క్లుప్తంగా

బీజేపీ అధికార ప్రతినిధిగా రాజు



మల్హర్: మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన చొప్పరి రాజు బీజేపీ మండల అధికార ప్రతనిధిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం మండల అధ్యక్షుడు ముడితనపల్లి ప్రభాకర్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఆయన వెంట నాయకులుమోహన్‌రావు, పాగే రంజిత్ ఉన్నారు.

పరామర్శ

టేకుమట్ల: మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన జంగంపల్లి రాజయ్య, గంధం శ్రీలేఖ ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను గండ్ర భూపాల్‌రెడ్డి పరామర్శించారు. జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, ఎంపీపీ మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్, ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఏటూరునాగారం: మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన గోరంట్ల అనసూర్య ఇటీవల మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్ ఆదివారం పరామర్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో రూ.16500ల నగదు అందజేసి అండగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె మాణిక్యం, ముత్తినేని సత్యం, అల్లి రఘు, తాళ్లపల్లి గోపి, తోట మహేష్, అల్లి రంజిత్, శ్రీరామ్, రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి ఆలయ ధర్మకర్త

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి ఆలయ ధర్మకర్త సిద్ధాంతి భానుప్రకాశ్ బీఆర్‌ఎస్‌ను వీడి ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సభను విజయవంతం చేయండి

వెంకటాపురం(కె): మండల కేంద్రంలో సీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తు నేడు(సోమవారం) నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేసే పార్టీ సీపీఎం అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభకు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ల నర్సింహాచారి, కుమ్మరి శ్రీను, గ్యానం వాసు, గఫూర్, రవి, సముత్తయ్య తదితరులు ఉన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కారం

- ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి అర్బన్: ప్రచారం నిర్వహిస్తున్న వెంకటరమణారెడ్డి, మధుసూదనాచారి

భూపాలపల్లి అర్బన్: గ్రామాలు, పట్టణాల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలు బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే పరిష్కారమైనట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని బాంబులగడ్డ, సీఆర్‌నగర్‌లలో మాజీ శాసన సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్యలతో కలిసి వెంకటరమణారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఆర్‌నగర్, బాంబులగడ్డ ప్రాంతాలు చాలా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ప్రధానంగా తాగునీటి సమస్య, డ్రెయినేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించుకున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మించి ఇచ్చినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన వారందరికీ రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

కాసింపల్లిలో ఇంటింటా ప్రచారం

భూపాలపల్లి రూరల్: బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కాశీంపల్లి ఎస్సీ కాలనీలో ఆ పార్టీ భూపాలపల్లి ఎస్సీ సెల్ అర్బన్ అధ్యక్షుడు మోకిడి అశోక్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు. చేసిన అభివృద్ధిని ఆలోచించి ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ బండారి సంపూర్ణరవి, నాయకులు మోకిడి సంపత్, గోగు మల్లయ్య, మోకిడి శ్రీనివాస్, మోకిడి చిన్న సంపత్, చిన్న అశోక్, ఆకునూరు లింగయ్య, రఘుపతి, కోయిల ఆనంద్, మోకిడి పెద్ద తిరుపతి, బొచ్చు రవీందర్, మోకిడి చిన్న సారయ్య, పొన్నాల రాజేందర్, మోకిడి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ గెలుస్తా..

మొగుళ్లపల్లి: ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఎమ్మెల్యేగా గెలుస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, బస్వరాజు సారయ్యతో కలిసి మొగుళ్లపల్లి మండలంలోని రంగాపూర్, పాత ఇస్సిపేట, ఇస్సిపేట మొగుళ్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రతిక్షణం ప్రజల మధ్యలో ఉన్నాను తప్ప ఏ ఒక్కరోజు అవకాశ రాజకీయాలు చేయలేదన్నారు. నమ్ముకున్న ప్రజలకు అభివృద్ధి పనులు చేసి మళ్లీ ఓట్లు అడుగుతున్నానని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులకు జెండా ఎజెండా లేదని అధికార పార్టీని దూషించడమే పనిగా ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అమలవుతున్న ఆరు గ్యారంటీల పరిస్థితి ఎలా ఉందో ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రైతులకు మీటర్ల పెడతారని తెలిపారు. కాంగ్రెస్‌అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటు ఇస్తారని ప్రజలు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని పేర్కొన్నారు. ఒక్కసారి ఓటు వేసి ఐదేళ్లు సేవకులుగా పని చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, జెడ్పీటిసి జోరుక సదయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, కత్తి అశోక్‌గౌడ్, ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తో పల్లెల అభివృద్ధి

టేకుమట్ల: బీఆర్‌ఎస్‌తో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెంకట్రావుపల్లిలో గడపగడపకు బీఆర్‌ఎస్ పేరుతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాన్ని ప్రజలకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి మరొక్కసారి పట్టం కట్టి పల్లెలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు కాసగాని రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రేగొండ: మండలంలోని లింగాల గ్రామంలో సర్పంచ్ మామిడిశెట్టి విజయ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణరెడ్డి గెలుపు కోసం ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గండ్ర ప్రియాంక రెడ్డి హాజరై మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వెంకటరమణరెడ్డిని ఓటు వేసి గెలిపించాలన్నారు. వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, జిల్లా సీనియర్ నాయకులు ఉమేష్ గౌడ్, మాజీ సర్పంచ్‌లు కోసరి శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల: ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు



రేగొండ: ప్రచారం నిర్వహిస్తున్న గండ్ర ప్రియాంకరెడ్డి

గెలిపిస్తే అభివృద్ధి చేస్తా..



కొత్తగూడ: మాట్లాడుతున్న సీతక్క



ఏటూరునాగారం: మాట్లాడుతున్న రవీందర్

- ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క

కొత్తగూడ: తన దగ్గర డబ్బులు లేవు మిమ్మల్నే నమ్ముకున్నా గెలిపిస్తే మంత్రిగా రెండు మండలాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా అని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క హామీ ఇచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బీఆర్‌ఎస్ పార్టీకి అమ్ముడు పోలేదని తనపై అక్కసు సాధించేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీలో మా అక్కా అంటూ సంబోధించిన వారే నేడు తనను ఓడిచేందుకు కోట్ల రూపాయలు, మద్యంతో గ్రామాల్లోకి తమ అనుచరులను పంపారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, సర్పంచ్‌లు మల్లెల రణధీర్, వజ్జ వెంకటలక్ష్మి, ఎంపిటీసీలు జంపయ్య, సాలూకి, పుష్పలత, నాయకులు చల్ల నారాయణరెడ్డి, సారయ్య, మొగిళి, తదితరులు పాల్గొన్నారు.

సీతక్కను భారీమెజారిటీతో గెలిపించాలి

ఏటూరునాగారం: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్కను భారీ మెజారిటీతో గెలిపించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు సంబంధించిన అంశాలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినందుకు సీతక్కను గెలిపించుకోవాలన్నారు.

కన్నాయిగూడెం: కాంగ్రెస్‌తోనే ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ.అప్సర్ పాషా అన్నారు. మండలంలోని బుట్టాయిగూడెంలో అధ్యక్షుడు అప్సర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా తిరుగుతూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. జెడ్పీటీసీ కరన్‌చంద్‌గాంధీ, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు ఉన్నారు.

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని గంగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్కను గెలిపించాలని తుడుందెబ్బ నాయకులు ఆదివారం ప్రచారం చేశారు. తుడుందెబ్బ నాయకులు సీతక్కకు మద్దతుగా గ్రామంలో ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. తుడుందెబ్బ జిల్లా నాయకులు కొరగట్ల లక్ష్మణ్‌రావు, కుంజ నారాయణ, పాయం కోటేశ్వర్‌రావు, అన్నబోయిన సమ్మయ్య, ఈక నర్సయ్య, మంగపేట మండల అధ్యక్షుడు పొదెం నాగేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎట్టి సారయ్య పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభాస్థలి పరిశీలన

ములుగు: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 24న సీఎం కేసీఆర్ ములుగు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి తరపున ప్రచారానికి రానున్నారు. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ ములుగు ఎన్నికల ఇన్‌చార్జ్ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని తంగేడు స్టేడియంలో నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభాస్థలిని పరిశీలించి ఏర్పాట్ల పరిశీలించారు. ఎక్కడ చిన్న సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. వారి వెంట వెంకటాపురం(ఎం), గోవిందరావుపేట ఎన్నికల ఇన్‌చార్జ్ సాంబారి సమ్మారావు, రోడ్లు, భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్‌యాదవ్, యూత్ బీఆర్‌ఎస్ నియోజకవర్గ కన్వీనర్ కోగిల మహేష్, సానికొమ్ము రమేష్‌రెడ్డి, పోదెం కృష్ణప్రసాద్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



సభాస్థలిని పరిశీలిస్తున్న నాయకులు

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

చిట్యాల: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై ఈశ్వరయ్య అన్నారు. ఆదివారం మండలంలోని నవాబుపేటలో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫోన్‌లో ఓటీపీ వస్తే ఎవరికి పంపించకూడదని అన్నారు. గుర్తు తెలియని ఫోన్‌లు వస్తే ఎత్తకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎ. మమత, ప్రజలు పాల్గొన్నారు.

హోంగార్డ్ కట్కూరి కుమార్‌కు సన్మానం

పరకాల: 20 సంవత్సరాలుగా రన్నింగ్, వాకింగ్‌తో ఎంతో మంది యువతకు, స్థానిక ప్రజలకు స్ఫూర్తినిస్తున్నందుకు హోంగార్డ్ కట్కూరి కుమార్‌ను పరకాల టైగర్ వాకర్స్ క్లబ్ నిర్వహకులు ఆదివారం సన్మానించారు. రన్నింగ్, వాకింగ్‌తో శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని భూపాలపల్లి మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరి నవీన్ పేర్కొన్నారు. హోంగార్డు కుమార్ బాధ్యతలను నిర్వహిస్తూనే ఎంతో మందికి ఆదర్శంగా గర్వకారణం అన్నారు.




కుమార్‌ను సన్మానిస్తున్న క్లబ్ నిర్వాహకులు

రోడ్డుపైనే కంకర కుప్పలు

- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

కన్నాయిగూడెం: మండలంలోని ముప్పనపల్లి, చింతగూడెం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో వివిధ పనులు చేయడానికి కాంట్రాక్టర్లు కంకర, ఇసుకను తీసుకువచ్చి ప్రధాన రోడ్డుపైనే పోశారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ప్రధాన రహదారులపై కంకర కుప్పలు పోయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం ప్రమదాలు చోటుచేసుకుంటున్నాయని వాపోతున్నారు. ఈనెల 18న మండలానికి చెందిన ప్రయాణికుడు పనిమీద ఏటూరునాగారం వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తూ చింతగూడెం వద్ద కంకర కుప్ప వద్ద పడి గాయాలపాలయ్యారు. ముప్పనపల్లి వద్ద ఆదివారం మరో వ్యక్తి పడి గాయాలయ్యాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత అధికారులు వాటిపై దృష్టి సారించక పోవడంతో మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రధాన రోడ్లపై ఉన్న కంకర కుప్పలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



రోడ్డుపైన ఉన్న కంకర కుప్పలు

లైంగిక వేధింపులను అరికట్టాలి

నర్సంపేట: ఆడపిల్లలపై జరిగే లైంగిక, ఇతర వేధింపులను సమాజంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించి నిర్మూలన కోసం పాటు పడాలని స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని విజ్‌డమ్ పాఠశాలలో ఆదివారం ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సహకారంతో స్వయం కృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ బాలల వేధింపుల నివారణ దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు ధైర్యంగా సమస్యలను ఎదురించే స్థాయికి ఎదగాలన్నారు. ఆడపిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారికి పోక్సో చట్టం ప్రకారం నాన్ బెయిలబుల్ కేసులు ఉంటాయని హెచ్చరించారు. ఆడపిల్లలు వేధింపుల సమస్యలకు గురైనప్పుడు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ 100 టోల్ ఫ్రీ నంబర్స్‌కు ఉచితకాల్ ద్వారా సమాచారం అందించి సహాయం తీసుకొని రక్షణ పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ సయ్యద్ జావిద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్ ఉన్నారు.

ఓటేసి ఆశీర్వదిస్తే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు

మంథని/మహాముత్తారం: ఓటేసి ఆశీర్వదిస్తే గండికామారాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మహాముత్తారం మండలంలోని గండికామారం, చింతలపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజు, రైతుసమితి మండలాధ్యక్షుడు రాము, మహాముత్తారం ఎంపీటీసీ శ్రీపతి సురేశ్ ఉన్నారు.

ఆలోచించి ఓటేస్తే.. సేవకులుగా పనిచేస్తాం

మంథని: ఐదేళ్లకోమారు ఓట్ల కోసమ వచ్చే నాయకుడు.. ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేసే సేవకులు ఎవరో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. ఆదివారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బోయిన్‌పేటలో ఇంటింటా ప్రచారం చేశారు. పుట్ట మధుకు ఓటు వేసి గెలిపించాలని, సేవకులుగా పనిచేస్తామని అన్నారు.

పుట్ట మధును గెలిపించాలి

యైటింక్లయిన్‌కాలనీ: ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాష్ట్రంలోని బీసీ నాయకులను గెలిపించుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంఘాల నాయకులు కోరారు. ఆదివారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేరకుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుడ్ల సమ్మయ్య, బహుజన పార్టీ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కె.యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ మాట్లాడారు. బీసీ నాయకుడైన బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌ను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ మెజారిటీలో గెలిపించాలని కోరారు. నాయకులు బుర్ర మూత్యాలగౌడ్, బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ఇజ్జగిరి సాకేత్, నాయకులు ఆకుల అఖిల్, ఆర్‌బీ శ్రీను, కిరణ్, రాజు ఆశకుమారి, మేరీ పాల్గొన్నారు.



మహాముత్తారం: పుట్ట మధుకు స్వాగతం పలుకుతున్న గండికామారం గ్రామస్తులు



మంథని: కుండ తయారు చేస్తున్న పుట్ట శైలజ

బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



చిట్యాల: చల్లగరిగలో ఓటు అడుగుతున్న కీర్తిరెడ్డి



భూపాలపల్లి రూరల్: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

చిట్యాల: బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని ముచినిపర్తి, చల్లగరిగ, జూకల్, తిర్మలాపూర్ గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆదుకునే బాధ్యత బీజేపీదే అన్నారు. వరి ధాన్యానికి మద్దతు ధర రూ.3100 చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఉచిత విద్య, వైద్యం అందిస్తామని తెలిపారు. ఉజ్వల యోజన పథకం కింద సంవత్సరానికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. ఇంట్లో ఉన్న వృద్ధులకు ఇద్దరికి పింఛన్లు అందజేస్తామని తెలిపారు. మీ ఆడబిడ్డగా ఓటు అడుగుతున్నానని పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళి, చెక్క నర్సయ్య, కామిడి నారాయణరెడ్డి, బావు బుగులయ్య, మాచర్ల రఘు, వనక్క, గజనాల రవీందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి గెలుపు కోరుతూ.. మున్సిపాలిటీ పరిధిలో పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దొంగలరాజేందర్ ఆధ్వర్యంలో17 వ వార్డు సుభాస్‌కాలనీలో, 28వ వార్డు మిలినీయం క్వార్టర్స్‌లలో కరివేద మనోహర్ అధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి, తుమ్మేటి రాంరెడ్డి, సుధాకర్, మందల రఘునాథ్‌రెడ్డి, దొంగల కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేశాల సత్యవతి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఒక సారి కమలం గుర్తుకు ఓటేసి గెలిపిస్తే, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని రెడ్డి కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

రేగొండ: రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పోనగండ్ల, మడతపల్లి, జోగయ్యపల్లి, కోడవటంచ గ్రామాలలో బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నెంపల్లి పాపయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ రావు పాల్గొన్నారు.